నేడు నీటి సరఫరా నిలిపివేత

భగీరథ ఈఈ విజయ్‌కుమార్

సిరిసిల్ల ఏప్రిల్11: సిరిసిల్లలోని నీటి శుద్ధి కేంద్రంలోని తాగునీటి పంప్‌హౌస్‌లో శుక్రవారం మరమ్మతులు చేపట్టనున్నందునా నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని భగీరథ ఈఈ ఎన్.విజయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి నియోజకవర్గంలోని గ్రామాలు, చొప్పదండి పట్టణానికి నీటి సరఫరాను నిలిపివేయనున్నామని పేర్కొన్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లోని విలీన గ్రామాలకు, తంగళ్లపల్లి మండలంలోని 15 గ్రామాలు, వేములవాడ రూరల్ మండలంలోని 6 గ్రామలకు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని వెల్లడించారు. శనివారం నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని వెల్లడిం చారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ మహమ్మద్ ఇలియాజ్ పషా , S/o గౌసుద్దీన్, రగుడు గ్రామం, సిరిసిల్ల మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం, ప్లాట్ దీని యొక్క విస్తీర్ణం:121.66 చ॥గ॥ దీని యొక్క సర్వేనెం. 318 & 319, మారుపాక గ్రామం వేములవాడ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 12-04-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- **పిన్నింటి అశోక్,** అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: VEMULAWADA
O.S. No. 65 of 2021

Between:
1. Edurugatla Soujanya
2. Edurugatla Sai Vinayak (Minor)
3. Edurugatla Sarvagjna (Minor)
Plaintiffs no. 2 & 3 are Minors, through their next friend, their natural mother the plaintiff no. 1 herein by name Edurugatla Soujanya
4. Edugugatla Govardhan ...Plaintiffs

AND

1. Indus Ind Bank Ltd, Karimnagar Branch, rep/by. it's Manager
2. To whomsoever it may concern
...Defendants

To,
D2. To whomsoever it may concerned
Whereas the above named plaintiffs filed above referred suit against the defendants for **"Declaration that, they are the legal heirs of deceased Edurugatla Kethan",** who is the husband of plaintiff no 1 and father of plaintiffs no. 2 & 3 herein. Take notice that the above case is posted on: 18-04-2024 at 10.30 AM. for the appearance of the defendants and for appearance of the persons whomsoever interested can appear before this Hon'ble Court in person or through duly authorized Advocate to contest the case matter, failing which the matter would be adjudged in your absence.

// BY ORDER OF THE COURT//
Sd/- **A.RAJINIKANTH, BITLA VISHNU**
Advocates, Vemulawada.

నమస్తే తెలంగాణ CLASSIFIED

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.

NT-311979_All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

జ్యోతిబాపూలే మార్గం అనుసరణీయం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- జిల్లావ్యాప్తంగా జయంత్యుత్సవాలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, కుల సంఘాల నాయకులు

వేములవాడ, ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావుపూలే మార్గం అనుసరణీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడలో కాం గ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పూలే జయంత్యుత్సవాలను నిర్వహించారు. ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. పూలే చదువు ప్రాముఖ్యతను తెలియజెప్పి బడుగులను చైతన్యవంతం చేశారని కొనియాడారు. నేటి యువత పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు సాగరం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేశ్, కనికరపు రాకేశ్, నాగుల రాముగౌడ్, గంటల ప్రకాశ్, పుల్కం రాజు, వస్తాదు కృష్ణ, నాగుల మహేశ్, ముకుందరెడ్డి, బాలకృష్ణ ఉన్నారు. వేములవాడ బార్ కార్యాలయంలో అధ్యక్షుడు గుడిసె సదానందం తో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

బడుగుల ఆశాజ్యోతి పూలే

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 11: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే అని న్యాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కొనియాడారు. గురువారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన పూలే జయంత్యుత్సవాలకు వారు హాజరయ్యారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నేటి యువత మహనీయుల బాటలో నడువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

పూలే జీవితం స్ఫూర్తిదాయకం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 11: రాత్రి పాఠశాలలు నెలకొల్పి చదువు చెప్పించి బడుగు, బలహీనవర్గాల బతుకుల్లో వెలుగులు నింపిన మహాత్మాజ్యోతిరావు, సావిత్రీబాయి పూలేల జీవితం స్ఫూర్తిదాయకమని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నర్సయ్య, మాజీ ఎంపీపీ ఎలుసాని మోహన్ కొనియాడారు. గురువారం నారాయణపూర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మాజ్యో తిరావు, సావిత్రీబాయి పూలేల విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి యువత, మహనీయులను ఆదర్శంగా తీసుకొని సామాజికసేవలో పాలుపంచుకో వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు పర్శ హ న్మాండ్లు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు షేక్ గౌస్, సిరిపురం మహేందర్, నిమ్మ మల్లారెడ్డి, నిమ్మ మహేందర్‌రెడ్డి, కుల సంఘాల నాయకులు బుర్క గోపాల్, లింగాల నర్సయ్య, దేవయ్య, జెల్ల శ్రీను, మామిండ్ల బాల్‌నర్సు ఉన్నారు.

గంభీరావుపేట, ఏప్రిల్ 11: గంభీరావుపేటలోని జె బీమ్ చౌరస్తా వద్ద, కేజీ టూ పీజీ విద్యాలయంలో పేబ్యాక్ సొసైటీ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్, సింగిల్ విండో డైరెక్టర్ రాజవీర్, పేబ్యాక్ సొసైటీ సభ్యులు మరాఠి మల్లి కార్జున్, సంటి గంగారాం, జీడీ రవీందర్, మధు, అజయ్‌కుమార్, రాజయ్య, ప్రభాకర్, ప్రభాకర్, శీలాకుమార్, రవీందర్ ఉన్నారు.

వేములవాడ: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఇల్లంతకుంట, ఏప్రిల్ 11: ఇల్లంతకుంట, పెద్దలింగాపూర్‌లో జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు పసుల బాలరాజు, కూనబోయిన బాలరాజు, రవీందర్, కనకయ్య, పోశయ్య, రాజు, శ్రీనివాస్ ఉన్నారు.

ముస్తాబాద్, ఏప్రిల్ 11: మండలంలోని అన్ని గ్రామాల్లో మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాజ్యాంగం రద్దుకు బీజేపీ కుట్ర

వేములవాడ, ఏప్రిల్ 11: అంబేద్కర్ రచించిన రాజ్యాంగం రద్దుకు బీజేపీ కుట్ర చేస్తున్నదని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నాగరాజు ఆరోపించారు. వేములవాడలోని సీఐటీయూ ఆఫీసులో గురువారం నిర్వహించిన జ్యోతిబాపూలే జయంత్యుత్సవాలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ సర్కారును గద్దెదింపడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని కోరారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీని ఒడించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎల్లారెడ్డి గుర్రం అశోక్, ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమలక్క, ముక్తికాంత్, అశోక్ బాబు, శ్రీకాంత్, వెంకటేశ్ పాల్గొన్నారు.

రుద్రంగి, ఏప్రిల్ 11: మండలకేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. బీఎస్పీ మండల ఇన్‌చార్జి గుడిసె గంగారాజం, నాయకులు ఏనుగందుల సతీశ్, కాదాసు అనిల్, కాదాసు మహేందర్, లింగాల రవీందర్, ఉదయ్, వినోద్ ఉన్నారు.

వేములవాడ రూరల్, ఏప్రిల్ 11: వేములవాడ, వేములవాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మార్గం అనుసరణీయమని ప్రజాప్రతినిధులు, అధికారులు కొనియాడారు.

చందుర్తి,ఏప్రిల్ 11: చందుర్తిలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు కమలాకర్, మాజీ సర్పంచ్ ఆనందం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లింగాల మల్లయ్య. మార్త గంగాధర్, రమేశ్, రవీందర్‌రెడ్డి, మేడిశెట్టి జగన్ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 11: తంగళ్లపల్లిలో బీఎస్పీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పిం చారు. ఇక్కడ బీఎస్పీ మండలా ధ్యక్షుడు గుండు ప్రేమ్‌కుమార్, నేతలు మునిగే భాస్కర్, చిట్యాల మహేష్ ఉన్నారు.

సిరిసిల్లటౌన్: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య

చందుర్తి: నివాళులర్పిస్తున్న నాయకులు

వేములవాడ: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మెడికల్ కళాశాల నిర్మాణ పనుల వద్ద బాధిత రైతులతో కౌన్సిలర్లు, నేతలు

రైతులకు నాయకుల మద్దతు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 11: పరిహారం ఇచ్చిన తర్వాతే మెడికల్ కాలేజీ పనులు చేపట్టాలని రైతులు కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. బుధవారం పనులను అడ్డుకున్న రైతులతో కాంట్రాక్టర్ దురుసుగా ప్రవర్తించాడు. గురువారం అన్నదాతకు కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యానాయక్, చెన్నమనేని కమలాకర్, కాంగ్రెస్ నేత ఆకునూరి బాలరాజు సంఘీభావం ప్రకటించారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనుల వద్ద రైతులను కలిసి మాట్లాడారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, ఈవిషయాన్ని స్థానిక కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి, అధికారుల దృష్టికి తీసుకెళ్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.

బాల్యమిత్రుల ఔదార్యం

- ఆపదలో ఉన్న మిత్రురాలికి రూ. 1.32లక్షల ఆర్థిక సాయం

మమత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న స్నేహితులు

చందుర్తి ,ఏప్రిల్ 11: బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళకు స్నేహితులు అండగా నిలిచారు. చికిత్స కోసం రూ. 1.32, 516 ఆర్థిక సాయం చేశారు. మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన దమ్మ మమత కొన్నేళ్లుగా బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమెకు పలు దవాఖానల్లో చికిత్స చేయించినా వ్యాధి నయం కాలేదు. ఆమె దయనీయస్థితిని తెలుసుకున్న ఆమెతో చదువుకున్న 2004-2005 టెన్త్ బ్యాచ్ మిత్రులు గురువారం ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా మమత వారికి కృతజ్ఞతలు చెప్పారు.

రోడ్లపై వడ్లు ఆరబోయద్దు

ముస్తాబాద్, ఏప్రిల్ 11: రోడ్లపై వడ్లు ఆరబోసి ప్రమాదాలకు కారణం కావద్దని సిరిసిల్ల రూరల్ సీఐ సదన్‌కుమార్ రైతులకు సూచించారు. బీటీ రహదారులకు ఇరువైపులా ధాన్యం ఆరబోస్తున్నాయని ఫిర్యాదులు రావడంతో ఎస్ఐ శేఖర్‌రెడ్డితో కలిసి రహదారులకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు.

బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేత

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లచ్చపేటకు చెందిన లగడబొయిన అనిల్ ఇటీవల మొబైల్ ఫోన్‌ను పొగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఆర్ఐ అప్లికేషన్ ద్వారా మొబైల్‌ను స్వాధీనం చేసుకొని బాధితుడికి గురువారం అందించారు.

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌ను కలిసిన కొండూరి

గంభీరావుపేట, ఏప్రిల్ 11:రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనిను గురువారం నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు గంభీరావుపేటలో మర్యాద పూర్వకంగా కలిశారు. రంజాన్ శుభాకాంక్షలు చెప్పి స్వీటు తినిపించారు.

బాధిత కుటుంబాలకు కొండూరి పరామర్శ

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 11: గొల్లపల్లిలో ఇటీవల బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అందె సురేశ్ తల్లి రామవ్వ, నాయకులు పెంజర్ల నారాయణ తండ్రి నాంపెల్లి, మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్‌యాదవ్ తండ్రి గాలయ్య అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను గురువారం న్యాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పరామర్శించారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, రాగం ఎల్లయ్య ఉన్నారు.

మాదిగలపై కాంగ్రెస్ చిన్నచూపు

వేములవాడ, ఏప్రిల్ 11: మాదిగ సామాజిక వర్గాన్ని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ చిన్న చూపు చూస్తుందని వేములవాడ అంబేద్కర్ అరుంధతి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పెంట బాబు ఆక్షేపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వకపోవడమే ఇందుకు నిదర్శమన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి కుల సంఘానికి రూ. 4 లక్షలు నియోజకవర్గ ప్రత్యేక నిధులు కేటాయించినప్పటికీ మాదిగ సామాజిక వర్గానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాదిగలను అవమాన పరుస్తున్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయద్దని మాదిగ వర్గీయులకు విజ్ఞప్తిచేశారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించండి

ర్యాలపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మాధవి

గంగాధర, ఏప్రిల్ 11: ఎంపీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించాలని బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి అభ్యర్థించారు. గురువారం ర్యాలపల్లి, చెర్లపల్లి(ఆర్), కొండాయపల్లి గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలతో ముఖాముఖీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్న సమయంలోనే కరీంనగర్‌ను రూ. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశారని తెలిపారు. 3 లక్షల జనాభా కూడా లేని కరీంనగర్‌కు స్మార్ట్ సిటీని తీసుకువచ్చారని, కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్‌ను మంజూరు చేయించారని, కేంద్రంతో కొట్లాడి జాతీయ రహదారులను తీసుకువచ్చారని వివరించారు. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. వచ్చే ఎన్నికల్లో మీ అమ్యూల్యమైన ఓటు బీఆర్ఎస్ కారు గుర్తుకు వేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడితే ప్రతిమ ఫౌండేషన్ ద్వారా తీర్చుతామని హామీ ఇచ్చారు.

నాంపెల్లి గుట్టపై దొంగల బీభత్సం

వేములవాడ రూరల్, ఏప్రిల్ 11: వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లి గుట్టపై బుధవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. క్యాంటీన్, ఫొటో స్టూడియోలోకి చొరబడి వస్తువులను చిందర వందర చేశారు. ₹10 వేల విలువైన సామగ్రిని అపహరించారు. ఘటనాస్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు. కాగా, గుట్ట పరిసర ప్రాంతాల్లో అమర్చిన సీసీ కెమెరాలు పనిచేయడంలేదని తెలిసింది. గతంలోనూ గుట్టపై ఉన్న లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలోని హుండీని ఎత్తుకెళ్లిన ఘటనలు ఉండగా, మరోసారి ఇలా జరగడం పర్యవేక్షణ లోపాన్ని బయటపెట్టింది.

భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్

- ఈద్గాలు, మసీదుల్లో ముస్లింల సామూహిక ప్రార్థనలు
- శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు

గంభీరావుపేట: అజ్మతుల్లా హుస్సేనికి పండు తినిపిస్తున్న కొండూరి రవీందర్‌రావు

సిరిసిల్లటౌన్: సాయినగర్ మసీదులో ప్రార్థన చేస్తున్న ముస్లింలు

సిరిసిల్ల రూరల్/ ఏప్రిల్ 11: తంగళ్లపల్లి, సారంపల్లి, జిల్లెల్ల,బద్దెనపల్లి, తాడూరు ,రాళ్లపేట, తదితర గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. సారంపల్లిలో బీఆర్ఎస్ నేతలు అబూబాకర్, శంషీర్ నివాసాల్లో జరిగిన వేడుకల్లో పడిగెల రాజు, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కొయ్యడ రమేశ్, ఎంపీటీసీ గుగ్గిల్ల లావణ్య, ఆంజనేయులు, జాగృతి మండలాధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, గుండి మహేష్, రాజేశ్వర్ రావు, బరిగల జగదీష్ ఉన్నారు.

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 11: సిరిసిల్ల సాయినగర్‌లోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా పార్టీల ప్రతినిధులు ఈద్గా వద్దకు వెళ్లి ముస్లింలకు ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు చెప్పారు. ఇక్కడ మజీద్ కమిటీ అధ్యక్షుడు సలీం, మాజీ అధ్యక్షుడు యూసుఫ్ ఉన్నారు.

గంభీరావుపేట, ఏప్రిల్ 11: మండలంలోని రంజాన్ వేడుకలను గురువారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు పరస్పరం పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. జడ్పీకోఆప్షన్ అహ్మద్, నేతలు మహబూబ్‌అలీ, ఖాన్‌సాబ్, సాదత్‌అలీ, షాదీక్, షఫీ ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 11: ఎల్లారెడ్డిపేట, గొల్లపల్లి, బొప్పాపూర్, నారాయణపూర్‌లో ముస్లింలు రంజాన్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ చాంద్‌పాషా, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ జబ్బార్, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఈద్గాల వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ మండల మైనార్టీ మండల యూత్ అధ్యక్షుడు సయ్యద్ షరీఫ్, మైనార్టీ నాయకులు హసన్, ఎంపీటీసీ అపేరా సుల్తానామాజీద్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట, ఏప్రిల్ 11: మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లింలు రంజాన్‌ను జరుపుకున్నారు. ఉదయాన్నే ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలయ్ బలయ్ తీసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

వీర్నపల్లి, ఏప్రిల్11: రంజాన్ పండుగను ముస్లింలు మండలవ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పరస్పరం అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతకుముందు గతించిన తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్ద నివాళులర్పించారు. జడ్పీ కో అప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మండల కో అప్షన్ ఉస్మాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు చెప్పారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ముస్తాబాద్, ఏప్రిల్ 11: మండలంలోని గ్రామాల్లో ముస్లింలు రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. అలయ్ బలయ్ తీసుకుంటూ పరస్పరం పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, కుల సంఘాల బాధ్యులు ముస్లింలకు శుభాకాంక్షలు చెప్పారు.

వేములవాడ రూరల్, ఏప్రిల్ 11: వేములవాడ, వేములవాడ రూరల్ మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లింలు ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నాంపెల్లి, తిప్పాపూర్, హన్మాజీపేట, శాత్రాజుపల్లి, పట్టెం, తుర్కకాశిపల్లితో పాటు తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

చందుర్తి,ఏప్రిల్ 11: మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ముస్లింలు గురువారం రంజాన్‌ను ఘనంగా జరుపుకున్నారు. జడ్పీటీసీ నాగం కుమార్, ప్యాక్స్ చైర్మెన్ తిప్పని శ్రీనివాస్, ఎంపీటీసీ మ్యాకల గణేష్, కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, నాయకులు పులి సత్యం, తిప్పని నాగేశం, ధర్మపురి శ్రీనివాస్, సంతపురి బాలకృష్ణ ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కోనరావుపేట, ఏప్రిల్ 11: మండలవ్యాప్తంగా ముస్లిం లు రంజాన్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఈద్గాలకు చేరుకొని సామూహిక ప్రార్థనలు చేశారు. ఆలింగనం చేసుకుంటూ పరస్పరం పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

వేములవాడ టౌన్, ఏప్రిల్ 11: పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లింలు గురువారం ఉదయం భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. మత పెద్దలు మహమ్మద్ ప్రవక్త సందేశాన్ని వినిపించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవీరాజు, వైస్ చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్లు సిర